లెదర్ పార్క్‌పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- నిరసన తెలిపిన సీపీఎం నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : మండలంలోని శివునిపల్లి శివారులో లెదర్ పార్కుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో లెదర్‌పార్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో స్థానికంగా ఉన్న చర్మకారుల ఉపాధి కోసం సుమారు 25 ఎకరాల్లో నాటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేసి నిర్మించిన లెదర్‌పార్కు నిరుపయోగంగా మారిందని తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి లెదర్‌పార్క్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఉపయోగంలోకి వస్తే ఈ ప్రాంతానికి చెందిన 2వేల మంది యువకులకు ప్రత్యక్షంగా, 2వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎండిన పంటలకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు చిలుముల భాస్కర్, మంద మహేందర్, మునిగే నరసింహులు, కత్తుల రాజు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు దైద కుమార్, పోలాసు పద్మాకర్, శాతపురం రవి, మర్రి సతీష్, కొలిపాక అశోక్, కవ్వకొల గణేశ్ పాల్గొన్నారు.

లెదర్ పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హైదరాబాద్ నుంచి టీఎస్ ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ శనివారం పరిశీలించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ప్రజాపాలన ప్రగతిబాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యానవ శాఖ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ, డీసీపీ ఎమ్మెల్యే

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

జనగామ రూరల్, మార్చి 15: మండలంలోని గానుగుపహాడ్, చీటాకోడూర్ గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో చేపట్టే రోడ్డు నిర్మాణ పనులను మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ శనివారం ప్రారంభించారు. నాయకులు లింగాల నర్సిరెడ్డి, బాలరాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, ప్రకాశ్ యాదవ్, ముక్కెర యాదగిరి, చిక్కుడు వెంకటేశ్, బన్సీనాయక్, శ్రీనివాస్, సింగరి ప్రశాంత్, కృష్ణస్వామి, మల్లేశం, కుమార్, సంతోష్, రవీందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

శ్రీ లక్షిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ హౌర్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

WANTED

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మూడు బోర్లున్నా.. పారకం సున్నా

- అడుగంటిన భూగర్భ జలాలు, లోఓల్టేజీ సమస్యలు
- రైతు కళ్ల ముందే ఎండిపోతున్న ఆరు ఎకరాలు
- లక్ష్మీనారాయణపురంలో రైతు ఆవేదన
- కేసీఆర్ పాలనలో చెరువులు నింపడంతో పెరిగిన భూగర్భ జలాలు

లో ఓల్టేజీతో కాలిన బోరు మోటర్ చూపుతున్న రైతు మల్యాల పర్శరాములు

పాలకుర్తి, మార్చి 15: మండుతున్న ఎండలతో భూగర్భ జలాలు తగ్గి బోర్లు అడుగంటుతున్నాయి. లో ఓల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయి. ఈ క్రమంలో బోర్లు ఉన్నప్పటికీ పంటలకు సాగునీరు అందడం లేదు. మండలంలోని లక్ష్మీనారాయణపురానికి చెందిన రైతు మల్యాల పర్శరాములు ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాడు. మూడు బోర్లు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. మండుతున్న ఎండలకు ఇప్పటికే ఓ బోరు ఎండిపోయింది. మరో బోరు మోటర్ కరెంట్ లోఓల్టేజీ సమస్యతో కాలిపోయింది. ఇంకో బోరుకు ఉన్న మోటరు బోరులో పడిపోయింది. దీంతో ఉన్న ఆరు ఎకరాల వరి పొలం కళ్లముందే ఎండిపోతుంటే తల్లడిల్లుతున్నాడు. 'కాంగ్రెస్ వచ్చిన తర్వాత మా ప్రాంతం కరువుతో తల్లాడిల్లుతోంది. కేసీఆర్ పాలనలో నాటి మంత్రి దయాకర్‌రావు మా చెరువును ఏటా గోదావరి జలాలతో నింపేది. చెరువులు నిండడంతో బోర్లు, బావుల్లో నీళ్లు పుష్కలంగా ఉండేవి. వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేవాళ్లం. ఈ ఏడాది కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. పుష్కలంగా వానలు కురిసినా పంటలు పండే పరిస్థితి లేదు. మా ఊరిలో పంటలు ఎండిపోతున్నాయి.'

పాఠశాలల్లో ఏఐ ఆధారిత బోధన

ఏఐ టెక్నాలజీ ద్వారా బోధనను ప్రారంభిస్తున్న బచ్చన్నపేట ఎంఈవో వెంకట్‌రెడ్డి

బచ్చన్నపేట/ తరిగొప్పుల/ కొడకండ్ల, మార్చి 15: జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించేందుకు శనివారం ఏఐ టెక్నాలజీ ఆధారిత బోధన ప్రారంభించారు. బచ్చన్నపేట మండలం ఇటికాలపల్లి, దబ్బకుంటపల్లి పాఠశాలల్లో ఎంఈఓ వెంకట్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఏఐ ద్వారా మెరుగైన విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. తరిగొప్పుల మండలం అబ్దుల్‌నాగారం ఎంపీపీఎస్‌లో ఏఐ బోధన ఎంఈఓ జానకి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేయనున్నట్లు తెలిపారు. హెచ్ఎం వీరస్వామి, అర్జుల లక్ష్మి, సుంకరి పారిజాత, బానోత్ రవీందర్, పాఠశాల దాత, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, సంతోష్, సుజాత, స్వరూప, పెద్దన్న పాల్గొన్నారు. కొడకండ్ల మండలం పాకాల గ్రామం ఎంపీ యూపీఎస్‌లో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, హెచ్ఎం ఎ.సుధాకర్, ఉపాధ్యాయ బృందం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎన్.అశోక్‌రెడ్డి, ఎంఈఓ వై.గ్రేసియారాణి, ఏఎంసీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, బి.ప్రేమ్ కుమార్, కే అనిల్ పాల్గొన్నారు.

ప్రవీణ్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

పాడె మోస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్, మార్చి 15: మండలంలోని తీగారంలో దారుణ హత్యకు గురైన గోనె ప్రవీణ్ అంత్యక్రియలు శనివారం జరిగాయి. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య సందర్శించి పూలమాల ఉంచి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమయాత్రలో పాడె మోశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రవీణ్ హత్య కేసులో నలుగురిపై కేసు

జఫర్‌గఢ్, మార్చి 15 : మండలంలోని తీగారంలో గోనె ప్రవీణ్ హత్య కేసులో పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్‌చరణ్ శనివారం తెలిపారు. మండలంలోని తమ్మడపల్లి(ఐ)కి చెందిన జంగిలి బాలరాజు, శేఖర్, అనిల్, ప్రశాంత్ ఓ మహిళ విషయంలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకుని ప్రవీణ్‌పై వ్యవసాయ బావి వద్ద కత్తులతో దాడి చేశారని పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రవీణ్ మృతిచెందగా, మృతుడి తండ్రి గోనె యాదగిరి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభం

జఫర్‌గఢ్, మార్చి 15: వరంగల్ – జఫర్‌గఢ్ వయా ఐనవోలు, తిడుగు, సాగరం టీజీఎస్ ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం మండలంలోని తిడుగు గ్రామంలో రబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ బస్సు సౌకర్యాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గురువులకు సన్మానం

కూనూరు పాఠశాలలో హెచ్ఎం పర్వేజ్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్, మార్చి 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి, ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పూర్వ విద్యార్థులు నాటి గురువులను శనివారం సన్మానించారు. తమకు పాఠాలు నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సముద్రాల సోమనర్సయ్య, శిరంశెట్టి శ్రీధర్, సొన్నాయిల రాజ్‌కుమార్ మాట్లాడుతూ గురువుల ప్రోత్సాహం, సలహాలతోనే తాము ఉన్నత విద్య చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించామని తెలిపారు. తమను గుర్తుపెట్టుకుని సన్మానించిన పూర్వ విద్యార్థులను పూర్వ ఉపాధ్యాయులు అభినందించారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి బీరువా అందజేత

బీరువా అందిస్తున్న దాత గుర్రాల లక్ష్మణ్

రఘునాథపల్లి, మార్చి 15: మండలంలోని వెల్ది ఆరోగ్య ఉప కేంద్రానికి గుర్రాల చంద్రమ్మ జ్ఞాపకార్థంగా మృతురాలి కుమారుడు గుర్రాల లక్ష్మణ్ శనివారం బీరువాతోపాటు కుర్చీలు అందజేశారు. లక్ష్మణ్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం యశోద, ఆశవర్కర్లు రాజకుమారి, సరస్వతి, అనిత, గ్రామస్తులు రాసమల్ల యాదగిరి, బత్తిని మల్లేశ్, గోనె సుధాకర్, చెంచు మల్లారెడ్డి, రమేశ్‌రెడ్డి, గుర్రాల ప్రభాకర్, రాగుల ఎల్లయ్య, దుర్గాప్రసాద్, జీడికంటి నాగరాజు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ కోసం విద్యార్థుల భిక్షాటన

జనగామ చౌరస్తా, మార్చి 15: పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలో వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడితో పాటు దుకాణ నిర్వాహకుల వద్దకు వెళ్లి 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. కాబట్టి మేం భిక్షాటన చేసి, ప్రభుత్వానికి నిధులు పంపిస్తాం, ఇప్పటికైనా స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి' అని కోరారు. ఈ సందర్భంగా వీఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని కోరితే ప్రభుత్వం నిధులు లేవని చెప్పడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. వీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం భిక్షాటన చేస్తున్న విద్యార్థులు

దాతలు సహకరించాలి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న దాతలు

దేవరుప్పుల, మార్చి 15: ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు దాతలు సహకరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అన్నారు. మండలంలోని నీర్మాల ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు దాసగాని ఉమ తన తాత దాసగాని ఇస్తారి జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలలో విద్యార్థులకు తన వంతు సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సజ్జన్‌రావు, సురేష్ బాబు, రాధిక, రామ్మోహన్, గీత, శృదకీర్తి, విద్యారిణి, గ్రామస్తులు సింగారపు రమేశ్, దాసగోని లక్ష్మి ఉన్నారు.

కాన్షీరామ్‌కు ఘన నివాళులు

కాన్షీరాం జయంతి నిర్వహిస్తున్న బీఎస్పీ శ్రేణులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 15 : నియోజకవర్గ కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు నారబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాన్షీరామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం అర్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ బహుజనులందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం వస్తుందని కాన్షీరామ్ అన్నారని తెలిపారు. కార్యక్రమంలో బహుజన నాయకులు అక్కనపల్లి వెంకటేశ్వరు, చాడ ఏలియా, గుర్రం నవీన్, గుండె నాగరాజు, చెరుపల్లి అశోక్, చక్రవర్తి, బాస్కుల భిక్షపతి పాల్గొన్నారు.

గౌడ సంఘాల ధర్నా విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, మార్చి 15: జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ సంఘాల ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో గౌడన్నల ఒక రోజు నిరసన దీక్ష ప్రచార పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపా నాయకులు కన్న పరశురాములు, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ మాట్లాడుతూ బహుజన వీరుడు పాపన్న గౌడ్ పేరు జిల్లాకు పెట్టి గౌడన్నల ఆత్మగౌరవం పెంచాలని కోరారు. ఈ దీక్షకు నలుమూలల నుంచి గౌడన్నలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వంగ సదానందం గౌడ్, ఆంజనేయులు, వెంకట మల్లయ్య, సిద్ధయ్య, శ్రీనివాస్, బాలరాజు, ఉపేందర్, రఘునాథ్, మనోజ్‌కుమార్, నర్సయ్య, రామ్ చందర్, రమేశ్, వెంకటేశ్, బాలరాజు, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజా సంపత్, రఘు, శ్రీనివాస్, రాజు, వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలి

పాలకుర్తి, మార్చి 15: తెలుగు విశ్వ విద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని సోమనాథ కళాపీఠం సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ సీఎం, మంత్రి మండలిని కోరుతూ శనివారం లేఖ రాశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని మంత్రి వర్గంలో తీర్మానించి, శాసన సభలో బిల్లు కూడా పెట్టారని తెలిపారు. సోమనాథుడి పేరు పెట్టాలని వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై పునఃసమీక్షించాలని కోరారు. సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పాలమూరు విశ్వవిద్యాలయానికి, మీడియా అకాడమీకి పెట్టాలని సూచించారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టు మార్గం లక్ష్మీ నారాయణ, పీఠం గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, రాపాక విజయ్, గుమ్మడి రాజుల సాంబయ్య, మామిండ్ల రమేశ్‌రాజా, గూడూరు లెనిన్, రాపోలు వెంకటేశ్వర్లు, మేరుగు మధుసూదన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలి

దేవరుప్పుల, మార్చి 15: విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే మరింత రాణిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి అంజయ్య అన్నారు. సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను పాఠశాల చదువుతోపాటు ఇంట్లోనూ చదివించాలని సూచించారు. టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని చెప్పారు. పిల్లలు ప్రతిభ చూపేలా విద్యార్థులకు కథలు చెప్పడం, రాయడం, పద్య పఠనం, భాషా పరిజ్ఞానం, చతుర్విధ ప్రక్రియలు, ప్రాజెక్ట్ పనులపై పోటీలు నిర్వహించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందించారు. తల్లిదండ్రులను ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహకాలు అందించారు. ఉపాధ్యాయులు మాధవి, చైతన్య, సునీత, తల్లిదండ్రులు రాజు, జ్యోతి, నరేష్, ఉమ, సోమలక్ష్మి ఉన్నారు.

ఒంటిపూట బడులు షురూ

జనగామ చౌరస్తా, మార్చి 15: వేసవి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు శనివారం నుంచి ఒంటిపూట బడులు షురువయ్యాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్‌లో ఉదయం 7.45గంటలకు ఫస్ట్ బెల్, 7.50గంటలకు సెకండ్ బెల్, 7.50 నుంచి 8గంటల వరకు పాఠశాల అసెంబ్లీ, ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని డీఈవో రమేశ్ తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన పాఠశాలలు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు.

ప్లేట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

నర్మెట, మార్చి 15: లయన్స్ క్లబ్ డైమండ్స్ ఆధ్వర్యంలో మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కలిపి 50 మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన ప్లేట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్లను శనివారం అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గొడిశాల శివరామకృష్ణ మాట్లాడుతూ అవసరార్థులకు సాయం అందించడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్ల సంతోష్ పుణ్యతిథి, బజ్జూరి శ్రీధర్ జన్మదినం సందర్భంగా వాటర్‌బాటిల్స్, బిస్కెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం దూడల రమేశ్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగరాజు, కోశాధికారి పర్వ సిద్దయ్య, నాగమల్ల సంతోష్, బజ్జూరి శ్రీధర్, గర్రాల కర్ణాకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మమత, సంధ్య పాల్గొన్నారు.

ప్లేట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేస్తున్న లయన్ క్లబ్ ప్రతినిధులు

89 మంది విద్యార్థుల గైర్హాజర్

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

జనగామ చౌరస్తా, మార్చి 15: ఇంటర్ సెకండ్ ఇయర్ థియరీ వార్షిక పరీక్షలు శనివారం సజావుగా కొనసాగాయి. 8వ రోజు 17 పరీక్ష కేంద్రాల్లో మ్యాథ్స్ పేపర–2 బీ, జువాలజీ, హిస్టరీ పరీక్షకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 3,661 మంది హాజరు కావాల్సి ఉండగా, 3,572 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. మరో 89 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 97.57హాజరు శాతం నమోదైనట్లు వెల్లడించారు.

ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలి

సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు

లింగాలఘనపురం: కుందారం క్రాస్‌రోడ్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

జనగామ చౌరస్తా/ పాలకుర్తి/ దేవరుప్పుల/బచ్చన్నపేట/ లింగాలఘనపురం, మార్చి 15: పంటలు ఎండిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు వద్ద సిద్దిపేట మార్గంలో రాస్తారోకో, ధర్నా చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దేవాదుల ద్వారా సాగునీరు అందక వరి, మక్కజొన్న పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఆయా రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కాలేదని తెలిపారు. జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు జనవరి, ఫిబ్రవరి నెలల్లో దేవాదుల కాల్వల ద్వారా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలల్లో నీళ్లు నింపితే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, శేఖర్, బూడిద గోపి, అజారుద్దీన్, నాయకులు బాల్నె వెంకట మల్లయ్య, కుర్ర ఉప్పలయ్య, మహేందర్, సురేశ్, బాలరాజ్, బీరయ్య, శ్రావణ్, శ్రీకాంత్, మణిరత్నం, బండ సౌందర్య, మల్లేశ్ రాజ్, సుధాకర్, రాములు, సత్తయ్య, కిష్టయ్య, ఓధ్య నాయక్ పాల్గొన్నారు. కాగా, పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిట్యాల సోమన్న మాట్లాతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో నీళ్లు అందక ఎ